# నిజామాబాద్-కామారెడ్డి



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com



గురువారం 25 ఏప్రిల్ 2024 02 పేజీలు


## మురికి నీటితో దుర్గంధం మయంగా మారిన గూడెం పాఠశాల

### - మున్సిపల్ కార్యాలయానికి ఫిర్యాదు చేసిన పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది

**ఎల్లారెడ్డి 24 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్.**

స్థానిక మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో వున్న గూడెం పాఠశాల వద్ద మంచినీటి కులాయిను అవార్డు ప్రజలకు ఏర్పాటు చేశారు స్థానికంగా ఉండే వారు , గూడెం పాఠశాలకు పిల్లలకు మధ్యాహ్న భోజనం కొరకు ఏజెన్సీ వారు అక్కడే ఆరు బయటనే వంటలు చేస్తూ పిల్లలకు భోజనాలు అందిస్తుంటారు. ఆ మంచినీటి కూలయి వద్ద మురికి కాల్వ లేకపోవడంతో ఆ నీరు పారుతు బురద మయంగా మారుతుంది దాంతో దుర్గంధ భరితంగా మారి దోమలకు నివాసస్థలంగా ఏర్పాటు అయిపోయింది. పందులు ,కుక్కలు ఆ బురదలో తిరుగుతుంటాయి ముక్కు మూసుకు నడుస్తున్న కాలనీవాసులు. సాయంత్రం అయితే చాలు దోమల బాధ అంతా ఇంతా కాదు, దోమల వల్ల మలేరియా .టైఫాయిడ్



లాంటి రోగాలు రాకుండా కాపాడలని 12 వార్డ్ కు చెందిన బిజెపి జిల్లామహిళా మొర్చ నాయకురాలు సుజాత శ్రీనివాస్ మ్యతరి ,ఆ వార్డ్ కౌన్సిలర్‌కు ఫిర్యాదు చేసినట్లు ,అందుకు స్పందించిన కౌన్సిలర్ నీలకంఠం మున్సిపల్ అధికారులకు విన్నవించగా అతని ఫిర్యాదును కూడా మున్సిపల్ అధికారులు ఎవరూ కూడా అంతగా స్పందించకపోవడంతో మోర్చా మహిళా నాయకురాలు మండల విద్యాధికారి వెంకటేశంకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పిల్లల ఆరోగ్యం పట్ల ముందు జాగ్రత్తగా ఆ దుర్గంధం ప్రబలుతున్న కులాయికి మురికి నీరు వెళ్లే విధంగా మురికి కాలువ ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. అక్కడ మామిడి చెట్లు ఉండడం వలన తుంటరి వాళ్ళు మామిడికాయల కొరకు రాళ్లతో కొట్టడం వలన పిల్లలపై రాళ్లు పడి దెబ్బలు తగిలిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఆ కాలనీకి చెందిన కొందరు అదే కులాయి వద్దకు వచ్చి మురికి బట్టలు ఉతికి ఇంకా దుర్గంధ భరితంగా మారుస్తున్నారు. అది మంచినీటి కూలయి అని తెలిసి బట్టలు అక్కడ ఉతకడం, పాఠశాల ప్రాంగణాన్ని బురదమయంగా మార్చడం ఎంతవరకు సబబని ఆమె అన్నారు ఆ కాలనీలో నివసిస్తున్న కాలనీవాసులకు దోమల బెడద తలనొప్పిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాగైనా ఆ గూడెం పాఠశాలకు దగ్గర ఉన్న కులాయి వద్ద వచ్చి సంబంధిత అధికారులు దుర్గంధంను చూడాలని, పిల్లలు ఆరోగ్యన్ని దృష్టిలో పెట్టుకొని ఆ కులాయి వద్ద ఎవరు కూడా బట్టలు ఉతక రాదని ,ఆ పాఠశాల ఆవరణను మురికి కుపంగా మార్చకుండా చూడాలని ఆమె పత్రికాముఖంగా తెలియజేశారు.

## రైతుల ఖాతాల్లో 70 కోట్ల రూపాయలు జమ చేశాం

### - జిల్లా పౌరసరఫరల అధికారి మల్లికార్జున్ బాబు

**కామారెడ్డి,ఏప్రిల్ 24,సూర్య మేజర్ న్యూస్,**

కామారెడ్డి జిల్లాలో 350 కొనుగోలు కేంద్రాలకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 14331 మంది రైతుల నుంచి 89 వేల 244 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు అన్నారు. కామారెడ్డి మండలం గర్గుల్ రామారెడ్డి మండలం కన్నాపూర్ గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాల ను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 196.61 కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూపాయలు డెబ్బై కోట్లు జమ చేసినట్లు తెలిపారు. రైతులకు డబ్బులు సకాలంలో అందుతున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు తాగునీటి వసతి అందుబాటులో ఉన్నాయని ఆరా తీశారు వసతులు బాగున్నాయని రైతులు తెలపడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇన్చార్జి పౌర సంబంధాల శాఖ అధికారి నిత్యానందం అడ్లూరు ఎల్లారెడ్డి సహకార సంఘం సీఈవో బైరయ్య అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యం పై అవిశ్వాస తీర్మానం

### - జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేసిన మున్సిపల్ కౌన్సిలర్స్

**కామారెడ్డి. ఎల్లారెడ్డి, 24 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పై గత కొన్ని రోజులుగా అవిశ్వాసం ప్రకటించాలని మున్సిపల్ కౌన్సిలర్లు రెండు గ్రూపులుగా మారిపోయారు మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టాలంటే తగినంత బలం ఉండాలి అందుకు కొందరు కౌన్సిలర్లు పలు సార్లు రహస్య సమావేశాలు జరుపుతున్నట్లు తెలిసింది మున్సిపల్ పీఠంపై కన్నేసిన కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టడానికి తగినంత బలాన్ని సాధించడం లో ఎట్టకేలకు అందరినీ ఒక్కతాటిపైకి తీసుకురావడంలో సఫలీకృతులయ్యారు కౌన్సిలర్ల తో కలిసి బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ ని విడి కాంగ్రెస్ పార్టీలోకి లో కి చేరిన మున్సిపల్ చైర్మన్ కు ఎల్లారెడ్డి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ముస్త్యాల సుజాత, మరియు 9 మంది కౌన్సిలర్లు కలిసి కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు చేరుకొని కలెక్టర్ జీతేష్ వి పాటిల్ కు అవిశ్వాస తీర్మాణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం కౌన్సిలర్లు పద్మ శ్రీకాంత్, జంగం నీలకంఠం,భూమ్ గారి రాము, ఎరుకల సాయిలు, అల్లం శ్రీను, నునుగొండ భూదేవి, శ్రీనివాస్ , గాదె విజయలక్ష్మి తిరుపతి , సంఘాని బాలమణి, పోచయ్య ,జీనత్ సుల్తానా ఇమ్రాన్ ఉన్నారు.



## కారు దిగి హస్తం అందుకున్న ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుములు సత్యం

**ఎల్లారెడ్డి, 24 ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ముఖ్య అనుచరుడు, నమ్మిన బంటు అయిన ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ బీఆర్ఎస్ పార్టీ ని వీడి బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయన కు మంత్రి దామోదర రాజనర్సింహ, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదనమోహన్ రావు పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారంటీ పథకాలు,సంక్షేమ పథకాలు కు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోచేరుతున్నారని ఆయన అన్నారు.



## రాష్ట్రస్థాయి ర్యాంకుల వారిని అభినందించిన నోడల్ ఆఫీసర్ షేక్ సలాం

**కామారెడ్డి, ఏప్రిల్ 24,సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ ఫలితాలలో ర్యాంకులు సాధించినందుకు జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం అభ్యర్థులను అభినందించారు.బుధవారం తెలంగాణ ఇంటర్మీడియట్ ప్రకటించిన ఫలితాలలో ఎస్ ఆర్ కే జూనియర్ కళాశాల నుండి మొదటి సంవత్సరంలో 470 మార్కులతో నందిని ఎంపీసీ 470 గాను 466 మార్కులతో రాష్ట్రస్థాయిలోనే మూడవ ర్యాంక్ ,అలాగే జిల్లాలో రెండవ ర్యాంక్ సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. బైపీసీలో కేవీ పూజిత 440కి 432 మార్కులతో రాష్ట్రంలో ఐదవ ర్యాంకు జిల్లాలో నాలుగో ర్యాంకు సాధించడం జరిగింది. ద్వితీయ సంవత్సరంలో ఎస్ నందిని 1000 మార్కులకు గాను 979 మార్కులు సాధించడం జరిగిందని ఈ సందర్భంగా షేక్ సలాం మాట్లాడుతూ రాబోయే కాలంలో మెరుగైన ఫలితాలను సాధించి కామారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కాలేజీ యజమాన్యాలన్న అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి ఎస్ ఆర్ కే డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ దత్తాత్రి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ కామర్స్ అండ్ సైన్స్ ప్రిన్సిపల్ మధుసూదన్ అకాడమిక్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన సహ చట్టం ప్రతినిధులు

**కామారెడ్డి, ఏప్రిల్ 24,సూర్య మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియను బుధవారం సమాచార హక్కు చట్టం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇందుప్రియ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం



2005 ప్రజలలో సమాచారాన్ని తీసుకువెళ్లడానికి కొనసాగే చట్టం ప్రతినిధులు న్యాయానికి అనుకూలంగా పనిచేయాలని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేయడంలో పరిరక్షణ కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. సమాచార హక్కు చట్టం అనేది పేద ప్రజలకు ఒక వజ్రాయుధం లాంటిది అన్నారు. ఈ చట్టం ద్వారా కామారెడ్డి పురపాలక శాఖ కు సంబంధించిన సమాచారాన్ని ప్రతి పౌరుడు పొందవచ్చు అన్నారు. కామారెడ్డి పట్టణంలోని 37 వ వార్డులో నీటి సమస్యల విషయమై మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యులు ప్రదీప్, జిల్లా అధ్యక్షులు శివ పూజ లింబయ్య, జిల్లా కార్యదర్శి భాస్కర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు షబానా బేగం, కార్యదర్శి జమున, సలహాదారులు మొహమ్మద్ అఖిల్, జిల్లా కార్యదర్శి వడ్ల సుదర్శన్, డైరీ లింగం, రవి, అన్వర్, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**సదాశివనగర్ ఏప్రిల్ 24 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఉత్తునూర్ గ్రామంలో బుధవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య స్వామివారికి కళ్యాణం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్

**ఎల్లారెడ్డి రూరల్ ,24 ఏప్రిల్ ,సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ఆదరణ లభిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజల సంక్షేమ అభివృద్ధికి అవసరమని పేర్కొన్నారు.ఎల్లారెడ్డి మున్సిపల్ అభివృద్ధి తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా కొనసాగిన ధ్వజస్తంభన ప్రతిష్టా కార్యక్రమం



**బిక్కనూర్,ఏప్రిల్ 24,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో ఉన్న అతి పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న ధ్వజస్తంబరోధన, శిఖర స్థాపన, హనుమాన్, గరుడ విగ్రహ స్థాపన కార్యక్రమంలో భాగంగా చివరి రోజు బుధవారం వేద బ్రాహ్మణుల మంత్రోచ్చాల మధ్య విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం, వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా కొనసాగింది. ఉదయం నుండి వేద బ్రాహ్మణులు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ధ్వజస్తంభాన్ని ప్రసిష్టించారు. ఆలయ ఆవరణలో నూతన హనుమాన్, గరుడ విగ్రహాలను ప్రతిష్టించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి గ్రామం నుండే కాకుండా వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తాటిపల్లి సిద్ధిరాములు, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు వందేటి నర్సారెడ్డి, దుర్గా రెడ్డి, వి డి సి అధ్యక్షుడు మంద నాగరాజు, పైడి సాయి రెడ్డి, బాల్ రాజ్ రెడ్డి, కుంట లింగారెడ్డి, తాటికొండ రాజయ్య పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సేవ భక్తి మార్గంలో ఉండాలి

### - మాధవానంద సరస్వతి స్వామి.

### - వేద పండితులతో మహంకాళి దేవి విగ్రహ ప్రతిష్ట

**లింగంపేట్ ,ఏప్రిల్ 24,సూర్య మేజర్ న్యూస్:**

ప్రజలంతా సేవాభావం భక్తి మార్గంలో నడవాలని మాధవదనంద సరస్వతి స్వామి అన్నారు. బుధవారం ఆయన లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో మహంకాళి దేవి విగ్రహ ప్రతిష్ట,ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో వేద పండితులతో మహంకాళి దేవి విగ్రహ ప్రతిష్టను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరు పాల్గొని దేవికి ప్రత్యేక పూజలు చేశారు. హోమాలు,యజ్ఞాలతో మహంకాళి దేవి ఆలయం వద్ద మాధవానంద సరస్వతి స్వామి, సంతాయిపేట రాజశేఖర్ శర్మ,ముత్తంగి చంద్రశేఖర్ శర్మల వేదమంత్రాలు ఆలయ ప్రాంగణంలో మారుమోగాయి.గత మూడు రోజులుగా మహంకాళి దేవి ఉత్సవాలు ఘనంగా కొనసాగాయి.ఈ సందర్భంగా మాధవనంద స్వామి మాట్లాడుతూ ఐక్యమత్యం సేవా భావంతో గ్రామ ప్రజలు భక్తి మార్గంలో ఉండడం సంతోషకరమైన విషయం అన్నారు.ఈర్షహం, ద్వేషం మరిచిపోయి దైవచింతన భక్తి మార్గంలో ప్రయాణించాలని తెలిపారు.గ్రామంలో ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని సందేశం ఇచ్చారు.అనంతరం మహంకాళి దేవికి ప్రజలంతా బోనాలు తీశారు.ఈ కార్యక్రమంలో పండితులు రాజశేఖర్ శర్మ,గ్రామ పెద్దలు యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలి



**బిక్కనూర్ ,ఏప్రిల్ 24 ,సూర్య మేజర్ న్యూస్:**

సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా నిరుపేదలకు అండగా ఉండాలని, సామాజిక సేవకుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని పెద్ద మల్లారెడ్డిలో రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలలో భాగంగా స్థానిక సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్, ఎంపీటీసీ కోదూరి సాయ గౌడ్ లు ఇచ్చిన విందుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుపేద ప్రజలకు తన వంతుగా ఆర్థిక సహాయం చేస్తున్నానని, ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబ సభ్యులను ఆదుకుంటానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లెర్ల జితేందర్ గౌడ్, నాయకులు సతీష్ రెడ్డి, రాములు, వడ్ల శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి

### - ఎంపీడీవో ప్రవీణ్ కుమార్



**బిక్కనూర్ ,ఏప్రిల్ 24 ,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని హరిజనవాడలో సింగిల్ ఫేస్ మోటార్ నుండి నీరు వృధా పోతున్న విషయం తెలుసుకొని, అక్కడ వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు, గ్రామాలలో ఎలాంటి తాగునీటి ఇబ్బందులు లేకుండా గ్రామపంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకుంటున్నారని, ప్రజలు కూడా నీటి విషయంలో అశ్రద్ధ వహించకుండా నీటిని పొదుపుగా వాడుకోవాలని, భావితరాల కోసం నీటిని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, కాలనీవాసులు ఉన్నారు.

## ఇంటర్ లో రాష్ట్ర ర్యాంకు సాధించిన అంతంపల్లి విద్యార్థిని

**బిక్కనూర్ ,ఏప్రిల్ 24 ,సూర్య మేజర్ న్యూస్:**

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో మండలంలోని అంతంపల్లి విద్యార్థిని రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. గ్రామానికి చెందిన సింగిల్ విండో సొసైటీ చైర్మన్ వలకొండ వెంకట్ రెడ్డి రెండవ కూతురు చర్విత ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. హైదరాబాదులోని ఎస్ ఎస్ ఆర్ ఇంపాల్స్ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థిని రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులతోపాటు మండల ప్రజా ప్రతినిధులు, మండల ప్రజలు చర్వితను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి మాట్లాడుతూ తాను కలెక్టర్ కావడమే లక్ష్యంగా కష్టపడి చదువుతున్నానని చెప్పారు.

